# ప్రభువు రాత్రి భోజనము అపాయకరమైనది

*"కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువుయొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువుయొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును. కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను; ఆలాగుచేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను. ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు. ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునైయున్నారు; చాలామంది నిద్రించుచున్నారు. అయితే మనలను మనమే విమర్శించుకొనినయెడల తీర్పు పొందక పోదుము. మనము తీర్పు పొందినయెడల లోకముతోపాటు మనకు శిక్షావిధికలుగకుండునట్లు ప్రభువుచేత శిక్షింపబడుచున్నాము. కాబట్టి నా సహోదరులారా, భోజనము చేయుటకు మీరు కూడివచ్చునప్పుడు ఒకనికొరకు ఒకడు కనిపెట్టుకొనియుండుడి" (1 కొరింథీయులకు 11:27-33).*

ప్రతి ఆధిక్యత దానిననుసరించియున్న బాధ్యతతో వస్తుంది. యేసు స్థాపించిన ప్రభువు రాత్రిభోజనములో పాల్గొనుటకంటె ఎక్కువ గొప్ప దానిని మనం తలంచలేము; ప్రభువు రాత్రి భోజనమును యోగ్యముగా ఆచరించకపోవడంవలన మన మనసాక్షి మరియు ప్రభువు రాత్రి భోనం విధించు నాశనకరమైన తీర్పుకంటె మరెక్కువైన దానిని మనం ఆలోచించలేము.

కొరింథీయులు క్రమముగా ప్రతి ఆదివారము కూడుకొనుచుండిరి, మరియు వారు ప్రతి వారము ప్రభు రాత్రి భోజనములో పాల్గొనుచుండిరి మరియు అనుగుణముగానున్న సహవాసమును కల్గియుండిరి. ఎలాగైనప్పటికీ వారు అనాలోచితముగా చేసియుండిరి: దైవికమైన మరియు ఉన్నతమైన ఉద్దేశముతో వారు గైకొనుటలో తప్పిపోయిరి. పౌలు వారికి పత్రికలో వారు ప్రభువు రాత్రి భోజనమును చేయుచుండిన విధానమును గూర్చి వారిని కఠినముగా గద్దించాడు. వారు ప్రభువు శరీరమును మరియు రక్తమును గూర్చి అపరాధము చేశారని తెలిపాడు.

ఈ రోజు ప్రభువు రాత్రి భోజనమును తేలికగా మరియు అయోగ్యముగా తలంచుట సాధ్యమా? నిశ్చయముగా, ఈ ప్రశ్న ప్రతి క్రైస్తవునికి ఉన్నత స్థితిని, ప్రాముఖ్యతను సంతరించుకున్నది.

### దుఃఖము యొక్క వాస్తవికత

1 కొరింథీయుల వాక్య భాగపు వెలుగులో, మనము ఈ ప్రశ్నకు జవాబు చెప్పాలి! పౌలు ఈ వాస్తవాన్ని మనముందుంచాడు. "కాబట్టి యెవడు" అను మాటలలో బల్ల యొద్ద కూర్చునువారిని పౌలు చేర్చాడు. పాల్గొను ప్రతివాడు ప్రభువు మరణమును స్మరించు బాధ్యతతో నింపబడినవాడై యుంటాడు. పౌలు యిలా చెప్పుచున్నాడు, "కాబట్టి యెవడు అయోగ్యముగా ప్రభువు యొక్క రొట్టెను తినునో, లేక ఆయన పాత్రలోనిది త్రాగునో, వాడు ప్రభువు యొక్క శరీరమును గూర్చియు రక్తమును గూర్చియు అపరాధియగును" (1 కొరింథీయులకు 11:27). అయోగ్యము అనగా యేసు యొక్క శరీరము మరియు రక్తమును జ్ఞాపకము చేసికోకుండుట

మరియు విస్మరించుట, దుర్వినియోగం లేదా ఆయన మరణమును తేలికగా చేయుట. పౌలు ఇంకనూ ఇలా చెప్పాడు, "ప్రభువు శరీరమని వివేచింపక తిని త్రాగువాడు తనకు శిక్షావిధి కలుగుటకే తిని త్రాగుచున్నాడు" (1 కొరింథీయులకు 11:29). బాప్తిస్మమిచ్చు యోహాను ప్రకటించినప్పుడు మరియు జనులు ఆయన బోధను తిరస్కరించిరి, వారు యోహాను సందేశమునుబట్టి తీర్పుపొందిరి. ఒకే సూర్యుడు వెన్నను కరిగించి బంక మట్టిని గట్టిపడేటట్లు చేసినట్లు యేసుని భూసంబంధమైన పరిచర్య కొందరిని రక్షించెను కొందరికి తీర్పుతీర్చెను. యోగ్యముగా ప్రభువు బల్లను ఆచరించుట మనలను యేసు చిత్తమందు జీవించునట్లు స్థిరముగా చెప్పుటతో దీవిస్తుంది. దానిని అయోగ్యముగా ఆచరించుట మనము మన ప్రభువుకు అవిధేయులమని తెలుపుతు శపిస్తుంది.

ఈ సందర్భములో, కొరింథీయులు ఒకరితో ఒకరు కలిసి ఈ భోజనము చేసేవారు, వారి సహవాసపు భోజనము, ప్రభువు రాత్రి భోజనమును అధిగమించి వారిని గందరగోళం చేసింది. రక్షకుని మరణమును జ్ఞాపకం చేసే భోజనంకంటె భౌతికమైన సహవాస భోజనమును చేయుటయందు ఎక్కువ ఆసక్తిని చూపారు. కొరింథీయులు ఏమి చేశారో, దానిని మనము చేయకుండ జాగ్రత్తపడాలి.

## విషాదమును గూర్చిన తీర్పు

అదే వాక్యభాగములో, ప్రభువు రాత్రిభోజనము యొక్క పవిత్రతను మనము చూస్తాము. పౌలు యిలా చెప్పాడు, "కాబట్టి ప్రతి మనుష్యుడు తన్నుతాను పరీక్షించుకొనవలెను; ఆలాగుచేసి ఆ రొట్టెను తిని, ఆ పాత్రలోనిది త్రాగవలెను" (1 కొరింథీయులకు 11:28). ప్రభువు రాత్రి భోజనమును యోగ్యముగా ఆచరించుటకు దానిని తినుటకు ముందు మరియు తినుచున్నప్పుడును మనలను మనము విమర్శించుకోవాలి. ఈ పరీక్ష "నేను యేసు శరీరమును మరియు రక్తమును తెలుసుకున్నానా?" అనే ప్రశ్న చుట్టు తిరుగుతుంది.

ఈ కారణముచేత, ప్రభువు రాత్రి భోజనము చేయునప్పుడు కొందరు క్రైస్తవులు ప్రభువు మరణమునకు సంబంధించిన లేఖనములను చదువుతారు, ఆ వాక్యభాగము ఆయన మరణమును జ్ఞాపకముచేసికొనుటకు నడిపిస్తుంది. క్రైస్తవులు తండ్రికి యేసు మరణమును గూర్చి ప్రార్థించి, ఆయన కుమారుని శరీరము మరియు రక్తమును అర్పించినందుకు కృతజ్ఞతాస్తుతులు తెలుపుతారు. ఇంకనూ ఇతరులు యేసు వాస్తవమైన మరణమును వారి మనస్సులలో చిత్రీకరించి వివరముగా వారికొరకు చేయబడిన గొప్ప బలిని ఎదురుగా చూస్తూ ధ్యానిస్తారు!

తర్వాత విమర్శింపబడేదానికంటె మనలను మనము విమర్శించుకొనుట శ్రేష్ఠమని పౌలు వాదించాడు. పౌలు యిలా వ్రాశాడు,

> అయితే మనలను మనమే విమర్శించుకొనినయెడల తీర్పు పొందక పోదుము. మనము తీర్పు పొందినయెడల లోకముతోపాటు మనకు శిక్షావిధికలుగకుండునట్లు ప్రభువుచేత శిక్షింపబడుచున్నాము (1 కొరింథీయులకు 11:31, 32).

సరిగా విమర్శించుకొనుట సాధారణమగా అభివృద్ధి కలుగజేస్తుంది. సరియైన గద్దింపు సాధారణముగా దిద్దుబాటును తెస్తుంది. ప్రభువు శిక్ష, మనుష్యునితో, ప్రభువు మాట ద్వారా

వస్తుంది. మనము చదువుతాము, మనము నేర్చుకుంటాము, మనము పశ్చాత్తాపపడతాము మరియు దీనిని చేయుట ద్వారా మనము చివరి దినపు తీర్పు దినమున భయపడవలసిన కారణము ఉండదు.

## విషాదము యొక్క పర్యవసానము

పౌలు ప్రభువు రాత్రి భోజనమును భుజించుటలో మన బాధ్యత యొక్క వాస్తవికతనుండి ప్రభువు రాత్రి భోజనపు పవిత్రతకు నడిచాడు మరియు తరువాత దానిని దుర్వినియోగము చేయుటవలన కలుగు దుఃఖమునకు వెళ్ళాడు. పౌలు యిలా చెప్పాడు, "ఇందువలననే మీలో అనేకులు బలహీనులును రోగులునైయున్నారు; చాలామంది నిద్రించుచున్నారు" (కొరింథీయులకు 11:30). క్రైస్తవ జీవితమునకు కేంద్రము యేసు మరణము. ఆయన మరణమువలన మనము రక్షింపబడ్డాము; శుద్ధిచేయు రక్తము ద్వార జీవించుచున్నాము; మనకొరకు ఆయన బలి మన ప్రతి నిరీక్షణకు సంబంధం కలుగచేస్తుంది. అందువలన, ప్రతివాడు బల్లయొద్ద తన సహోదరులు మరియు సహోదరిలతో కూర్చుని మరియు తనకొరకు యేసు యేమి చేశాడో భక్తితో జ్ఞాపకముచేసికొనుటలో తప్పిపోతాడో, వారు ఆత్మలో దుఃఖకరమైన బలహీనత, వ్యాధి, మరియు నిద్రంచుటను వెల్లడి చేస్తున్నాడు. "ఇందువలన" అనే వాక్యభాగమును పౌలు ఉపయోగించాడు. ప్రభువు రాత్రి భోజనమును సరిగా ఆచరించలేకపోవుట వలన, మనము దేవుని చిత్తమునకు జాగరూకతతో ఉండలేము. ప్రభువు ఆలోచనలకు కట్టుబడియుండలేము. లేదా ప్రభువు ప్రేమలో అభివృద్ధి చెందలేము.

కొరింథీయులు ప్రభువు రాత్రి భోజనపు విషయమును హద్దుదాటిపోయారు. వారు దానిలో పాల్గొనిరి అయినప్పటికి అంగీకారముగా దానిలో వారు పాల్గొనలేదు. దాని ఫలితముగా, పౌలు యిలా చెప్పాడు, "మీరు ప్రభువు రాత్రి భోజనములో పాల్గొనుటకు వచ్చారు, కాని మీరు దానిలో పాల్గొనవలసిన విధముగా పాల్గొనలేదు. మీ సహవాసపు భోజనమును దానికంటె ముందుగా ఉంచారు. మీరు ప్రభువురాత్రి భోజనమును ఆచరించుట కంటె ఎక్కువగా తినుటకు సంబంధించియున్నారు."

## ముగింపు

ఈ పౌలు సందేశమునుండి మనము ఏమి నేర్చుకోవాలి? ప్రభువు రాత్రి భోజనమును సరిగా పాలుపొందుటకు తప్పిపోయే వాస్తవికతను మనము చూడాలి. మనము దీనిని భుజించు ప్రతిసారి మనలను మనము పరీక్షించుకోవాలని గమనించాలి, "నేను ప్రభువు శరీరమును మరియు రక్తమును జ్ఞాపకము చేసికొంటున్నానా?" ప్రతి ఆదివారము మనము ప్రభువు రాత్రి భోజనమును తీవ్రముగా ఆచరించుటలో మనలను మనము అప్పగించుకొనక పోతే మనకు కఠినమైన ఫలితాలు కలుగుతాయని తెలుసుకోవాలి. ప్రభువు రాత్రిభోజనములేకుండా ప్రభువు దినం ఉండదు; మరియు ప్రభువు రాత్రి భోజనమును గౌరవముతో జ్ఞాపకార్థముగా మరియు దానికి కావలసిన ఏకగ్రత కల్గియుండి ఆచరించాలి.

---

*"మీరు కూడి వచ్చుట శిక్షావిధికి కారణము కాకుండునట్లు, ఎవడైనను ఆకలిగొనినయెడల తన యింటనే భోజనము చేయవలెను" (1 కొరింథీయులకు 11:34ఎ).*